తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
13 జనవరి 2026
పేజీలు : 8
Follow :

## ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థుల ను సిద్ధం చేయాలి

- 2027-28 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ప్రారంభించాలి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు




పెద్దపల్లి, జనవరి 12 (జనంసాక్షి): 2027-28 విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ప్రారంభించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పై మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు,టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ. డబ్ల్యు.ఐ.డి.సి. అధికారుల కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతి పై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పని తీరు పురోగతి పై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, 2027-28 విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అంశం పై జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, అధికారులతో సమీక్ష
- భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల్లో పూజలు



వేములవాడ (జనంసాక్షి): ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ ఆదేశించారు.జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ వేములవాడ పట్టణానికి సోమవారం రాగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భీమేశ్వర ఆలయ సమీపంలోని అతిథి గృహంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ వివిధ పథకాలు, అట్రాసిటీ కేసులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో ఎంక్వైరీ వేగంగా పూర్తి చేసి చార్జీ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారికి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఏఎస్పీ రుత్విక్ సాయి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఇన్చార్జి ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యుఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడింది తొలి సీఎం కేసీఆర్

రామగుండం మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్



యైటింక్లయిన్ కాలనీ జనవరి 12 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ మహానేత తొలి సీఎం కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ లకు పెద్దపీట వేశారని వారి హయాంలోనే మహిళల సంక్షేమం జరిగిందని, ఆడబిడ్డలను కంటికి రెప్పలా కాపాడిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని, రాబోవు కాలంలో కేసీఆర్ పాలన రావాలని సంక్రాంతి పండుగనాడు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ మహిళామణు లంతా ముగ్గులు పెట్టాలని రామగుండం మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం 8వ కాలనీ అబ్దుల్ కలాం స్టేడియంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పదేళ్ల కెసిఆర్ పాలనలో మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలు, పెద ఆడబిడ్డలకు పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష నూటపదహార్లు అందించింది కేసీఆర్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటి మహిళలు ముందు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ ముగ్గులు వేయాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజయం సాధించిన మహిళలకు బహుమతులు అందించారు. మేదటి బహుమతి 10వేలు, రెండవ బహుమతి 5వేలు మూడవ బహుమతి 3వేలు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 300 మంది మహిళలకు చీరేలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అందజేశారు. పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీబీజీకెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి, మూల విజయ రెడ్డి అంజలి, మందలకిషన్ రెడ్డి, తాళ్ల రాజయ్య, బాలరాజు, పులి రాకేష్, గూడెల్లి రాంచందర్, బాలరాజు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు

### నేడు కరీంనగర్ కు రాక .. ఘన స్వాగతం ర్యాలీకి పెద్ద ఎత్తున ఏర్పాట్లు

కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) : హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు రాజేందర్ రావును శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాజేందర్ రావు మంత్రులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... మరింత కష్టపడి పనిచేయాలనీ, కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని రాజేందర్ రావుకు సూచించారు. కరీంనగర్లో వార్డు వార్డునా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో సమస్యల పరిష్కారానికి రాజేందర్రావు ప్రత్యేక దృష్టి పెట్టాలని నిధుల మంజూరుకు సంబంధించి కృషి చేస్తామన్నారు. అందరం కలిసి కరీంనగర్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేద్దామని మంత్రులు పేర్కొన్నారు. కరీంనగర్లో సమస్యలు పరిష్కరిస్తూనే మరోవైపు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలనీ ఇందుకు అధికారులతో నిత్యం టచ్ లో ఉండాలని మంత్రులు వెలిచాల రాజేందర్రావుకు సూచించారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాజేందర్రావు తెలిపారు. నాయకులందరితో కలిసి సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పని చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, అధిష్ఠానం పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక కాంగ్రెస్ నేతల సహకారంతో కాంగ్రెస్ పార్టీ అంటే కరీంనగర్ గుర్తుకు వచ్చేలా తీర్చిదిద్దుతామని రాజేందర్రావు పేర్కొన్నారు.

**ఘన స్వాగతం..భారీ ర్యాలీకి ఏర్పాట్లు..**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు మొట్టమొదటిసారిగా మంగళవారం కరీంనగర్ కు రానున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలిచాల అభిమానులు మాజీ ప్రజా ప్రతినిధులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం ఉదయం 11 గంటలకు అల్గునూరు చౌరస్తాలో రాజేందర్రావుకు ఘన స్వాగతం పలకనున్నారు. అనంతరం పెద్ద ఎత్తున మోటార్ సైకిళ్లు, కార్లు ఇతర వాహనాలతో ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మేరకు అలుగునూర్ చౌరస్తా నుంచి గీత భవన్ చౌరస్తా మీదుగా డిసిసి కార్యాలయం వరకు ఏర్పాట్లు చేపట్టారు. అదేవిధంగా గీత భవన్ చౌరస్తాలో స్వాగత కార్యక్రమం ఉంటుంది. కరీంనగర్ పట్టణంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు డిసిసి కార్యాలయంలో రాజేందర్రావు ప్రెస్ మీట్ నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సన్నిహితులు, వెలిచాల అభిమానులు సర్పంచులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు.



# యువతకు మార్గదర్శకుడు స్వామి వివేకానంద

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్,జనవరి 12(జనంసాక్షి):** పట్టణంలో సోమవారం స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా,నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ స్వామి వివేకానంద తన బోధనలతో భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన వివేకానంద,నేటి యువతకు ఆదర్శ ప్రాయుడని అన్నారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పి యువతను మేల్కొల్పిన దార్శనికుడు వివేకానందుడు అని కొనియాడారు. ఆయన జీవిత గాధను ప్రతి ఒక్క భారతీయుడు, ముఖ్యంగా యువకులు చదవాలని అన్నారు. ఆయన బోధనలను పాటిస్తూ అడుగుజాడల్లో నడిస్తే యువతకు తిరుగు లేదని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. స్వామి వివేకానంద చిన్న వయసులోనే కాలంచెల్లి, మన మధ్య లేకపోయి నప్పటికీ సూర్యచంద్రుడు ఉన్నంతకాలం ఆయన ఆదర్శాలు మాత్రం ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరీ మహేందర్,వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్, పట్టణ కాంగ్రెస్ వేగోళం అబ్బయ్య గౌడ్, గా దాసు రవీందర్,పన్నాల రాములు, ఊట్ల వరప్రసాద్, సామలహరికృష్ణ, ఎం. రవీందర్, గజభింకార్ శ్రీనివాస్, అమిరిశెట్టి రాజలింగం, దున్నపోతుల రాజయ్య, తౌర్రి కొండ ప్రభాకర్, ఆవుల శివకృష్ణ,దూడం లింగమూర్తి, న్యా తరిదేవేందర్,గోరె, జూపాక కుమారస్వామి, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో పేకాట, కోడిపందాలపై నిఘా

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట,కోడిపందాలు, ఇతర చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటనలో తెలిపారు. అసాంఘిక కార్యక లాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేకాట,కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యక లాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# టాస్క్ ఫోర్స్ బృందం అకస్మాత్తుగా తనిఖీ

**ముస్తాబాద్ జనవరి 12 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం కేంద్రంలో ఎరువుల విక్రయ కేంద్రాలను మండల టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ బోర్డు,స్టాక్ రిజిస్టర్లు, బిల్లులు, లైసెన్సులు పరిశీలించారు. తాసిల్దార్ రామచంద్రం మాటాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల నిల్వలు ఉన్నాయా అనే అంశాలపై దృష్టి సారించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు సరైన ధరలకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. ప్రతి పెటిలైజర్ షాప్ లో ప్రతిరోజు బోర్డు పైన రేట్లు రాయాలి. ఎవరైనా అలకరేట్లకు అమ్మినట్లు సమాచారం మాకు అందితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్బంగా మండల వ్యవసాయ అధికారి అనుష మాట్లాడుతు ముస్తాబాద్ లో ఎటువంటి ఎరువుల కొరత లేధని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. యాప్ అనేది ఏం లేదు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వాట్సఅప్ గ్రూపులో వచ్చే వార్తలను నమ్మొద్దు ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలి. మండలంలో యురియ కొరత లేదు అన్నారు. ఈ తనికిల్లో మండల వ్యవసాయ అధికారి అనూష, తహశీల్దార్ రాంచందర్ , ఎస్సై గణేష్, ఆర్ ఐ రఘు పాల్గొన్నారు



# ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి సిపిఎం కార్యాలయం వరకు ఇండ్ల పట్టాల విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రామిక భవన్ (పార్టీ కార్యాలయం) లో విజయోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జి.నాగయ్య గారు హాజరైనారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల క్రితం ఇల్లు లేని నిరుపేదలందరిని సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేయించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో 21 జిల్లాల్లో లక్ష మంది గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో పాములు,తేళ్లు, దోమలు దాడులు చేస్తున్న, కరెంటు లేకుండా, రోడ్ల సౌకర్యం లేకున్నా, నీళ్ల సౌకర్యం లేకున్నా ఓపికతో పేదలు వేసుకున్న గుడిసెల్లో నివసిస్తున్నారని అన్నారు. ఎందుకంటే పేదలు ఇంటి కిరాయిలు చెల్లించలేక, సరైన ఉపాధి లేకపోవడమే ప్రధాన కారణం అన్నారు.

ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఇండ్ల లేని వారందరికీ 120 గజాల జాగ ఇచ్చి వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే సిపిఎం రాష్ట్ర నాయకత్వం ఆరుసార్లు ముఖ్యమంత్రిని కలవడం జరిగిందన్నారు. దానికి ముఖ్యమంత్రి గారు సరే ఇస్తాము అన్నారు. కానీ ఎక్కడ కూడా ఈ పని జరగలేదు అని అన్నారు. ప్రధానంగా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్నికల్లో తాను ఇచ్చిన వాగ్దానం ఏదైతే ఉందో నేను ఈ పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టించే బాధ్యత నాది అని చెప్పి వాగ్దానం చేశారని ఇప్పుడు వారి వాగ్దానాన్ని అక్షరాల నిజం చేసుకున్నారని అన్నారు. అందులో భాగంగా నిన్న ఇచ్చిన 18 వందల పట్టాల్లో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న 300 మందికి పట్టాలు ఇచ్చారని, ఇందుకు ఎమ్మెల్యే గారికి రాష్ట్ర కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇప్పుడు పట్టాలిచ్చి పుణ్యం కట్టుకున్నారు అదేవిధంగా వీరందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టించి మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, కరెంటు తదితర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇంకా మరో 300 మంది ఇక్కడే ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని ఉన్నారని వారికి కూడా పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారిని రాష్ట్రంలో ఉన్న అందరు ఎమ్మెల్యేలు అనుసరించి గుడిసెలు వేసుకున్న పేదలందరికి పట్టాలు ఇచ్చే లాగా కృషి చేయాలని అన్నారు. అదేవిదంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన భూ పోరాటంలో అనేక మంది పేదలు వచ్చి గుడిసెలు వేసుకొని ఉన్నారని ప్రభుత్వ అవసరాల నిమిత్తం పేదలు వేసుకున్న గుడిసె స్థలాలను ప్రభుత్వం తీసుకుని వారందరికీ తప్పకుండా పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇవ్వడం జరిగిందని ఈరోజు తన హామీని నిలబెట్టుకున్నారని అందుకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పట్టాలు రావడానికి కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, బాలరాజు లకు, మరియు సిపి అడ్మిన్ రాజు గారికి, ఏసిపి రమేష్ గారికి, సిఐ ఇంద్రసేనారెడ్డి గార్లకు మరియు ఇండ్ల పట్టాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ మహేశ్వరి, నాయకులు మహేందర్ క్రాంతి,భాస్కర్,శివకుమార్, సతీష్,అనూష,దీప లతోపాటు అధిక సంఖ్యలో ఇండ్ల పట్టాలు వచ్చిన వారు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,జనవరి 12(జనంసాక్షి) :** స్వామి వివేకానందజయంతి (జాతీయ యువజన దినోత్సవం)ని పురస్కరించుకుని,బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ,కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్బగా వక్తలు మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింపచేయడం లో , యువశక్తిని చైతన్యపరచడం లో వివేకానందుడు కృషి అమూల్యం, అనితం సాధ్యం. ఆయన సూక్తులు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నాయి, భవిష్యత్తులోనూ నింపుతాయి. ఆ మాటకొస్తే ఈ భూగోళం ఉన్నంతవరకు ప్రతి ఒక్కరిలో ఏదో రూపంలో ఆయన స్ఫూర్తి నింపుతూనే ఉంటారు. కులాలు, మతాలు, వర్గాలుగా విడిపోయి కొట్టుకుంటున్న నేటి సమాజం వివేకానందుని సూక్తులతో మరోసారి జాగృతం కావాలన్నారు. భారతీయతత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలగాలని, ఆ స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపాలని, అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్,ఏగొలపు శ్రీనివాస్, ఎల్లెంకి రాజు,మెండే శంకరయ్య,ఎర్రం సంతోష్ రెడ్డి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి,నల్లవెల్లి శంకర్,గుడ్ల వెంకటేష్, చిట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, మేకల కిరణ్,మెంగాని కుమార్, పోగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల గ్రామంలో చైనా మంజా విక్రయాలపై పంచాయతీ కార్యదర్శి ఆకస్మిక తనిఖీలు



**జనం సాక్షి రాయికల్ :**ఇటిక్యాల గ్రామంలో నిషేధిత చైనా మంజా విక్రయాలను అరికట్టేందుకు పంచాయతీ కార్యదర్శి రాజేష్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని పలు కిరాణా దుకాణాలను పరిశీలించి, గాలిపటాల కోసం ఉపయోగించే చైనా మంజా దారాన్ని విక్రయించరాదని దుకాణదారులకు కఠినంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ, చైనా మంజా అత్యంత ప్రాణాంతకమైనదిగా గుర్తించబడిందని, దీని వినియోగంతో ప్రజలు, పక్షులు, జంతువులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. నిషేధిత చైనా మంజాను విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల షాప్ లైసెన్సులు రద్దు చేయడంతో పాటు చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే, గ్రామంలో ఎవరైనా చైనా మంజాను విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నట్టు గుర్తించినట్లయితే వెంటనే పంచాయతీ కార్యాలయానికి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. చైనా మంజా రహిత గ్రామంగా ఇటిక్యాలను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

# యువతకు యువశక్తికి స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద



## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.

**వీణవంక జనవరి 12(జనం సాక్షి)** వీణవంక నూరు మంది యువకులను నాకు ఇవ్వండి,ఈదేశముఖ చిత్రాన్ని మార్చి వేస్తాను అని నినదించిన యోధుడు,యువతకు,యువశక్తికి స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు.వీణవంక మండల బిజెపిఅధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున బేతిగల్ గ్రామంలో సోమవారం రోజున స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మండల స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి బేతిగల్ గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత,దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద జయంతి సంధర్భంగా భారతీయులందరికీ, ముఖ్యంగా యువతకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.లేండి మేల్కొనండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి అన్న వివేకానంద మాటల స్ఫూర్తి వ్యాఖ్యలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.స్వామి వివేకానంద యువత కోసం వినిపించిన స్వరం శతాబ్దం దాటిన నేటికీ ఆ మాటలు యువత ఉదయంలో ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నాయన్నారు.వివేకానందుని మాటలు యువతకు నిత్యం స్ఫూర్తినిచ్చే మంత్రం లాంటివన్నారు.భారత ప్రభుత్వం1984 సంవత్సరంలో స్వామి వివేకానంద జయంతి, జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు.ఆ మహనీయుడుని స్మరించుకుం టూ , ఆయన జయంతిని దేశమంతా జరుపుకునే యువకుల పండుగ జాతీయ యువజన దినోత్సవం అన్నారు.ముఖ్యంగా యువత వివేకానందుని స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని,ఆశయాలు లక్ష్య సాధనలోయువత తీసుకునే ప్రతిజ్ఞే భారత్ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చొప్పరి సారమ్మ సారయ్య ఉపసర్పంచ్ మహేష్ జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,ముత్యాల రవీందర్,కొండల్ రెడ్డి,బాలసాని సంపత్, రాజేశ్వరరావు, నారాయణపురం మల్లేష్,రాజు, వెంకటేష్,శ్రీనివాస్ రావు,తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద 164 వ జయంతి వేడుకలు



**ముస్తాబాద్ జనవరి 12 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో వివేకానంద 164 వ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ.స్వామి వివేకానంద చిన్ననాటి నుండే ఆధ్యాత్మికం వైపు ఆకర్శితులయ్యారన్నారు. ముఖ్యంగా రామకృష్ణ పరమహంస బోధనలు ఆయనపై ప్రభావం చూపించడంతో హిందూ సన్యాసిగా మారారు.హిందూ సమాజానికి వివేకానంద చేసిన కృషిని కొనియాడారు.స్వామి వివేకానంద ఆధ్యాత్మిక ప్రసంగాలు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని పొందాయన్నారు. మానవసేవనే మాధవ సేవగా భావించి ప్రజలు సేవా దృక్పధం అలవర్చుకోవాలన్నారు. చికాగోలో జరిగిన ప్రపంచ సర్వ మత సమ్మేళనంలో ఆయన పాల్గొని అక్కడికి వచ్చిన అతితులని సోదర సోదరిమనులారా అంటూ ప్రసంగించి హిందూ సమాజంలో ఉన్న మానవతా విలువలను ప్రపంచానికి పరిచయం చేశారు.అమెరికా, యూరప్‌లలో వేదాంత, యోగా తత్వాలను బోధించారన్నా రు.వెస్టర్న్ వరల్డ్‌లో హిందూయిజం కీర్తిని పెంచారన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివేకానంద వాగ్ధాటికి ముగ్ధులైన ఎంతో మంది అతనికి శిష్యులుగా మారారన్నారు.పాశ్చాత్య సంస్కృతిని దేశంలో స్థాపితం కాకుండా చేసి, భారతీయ వారసత్వ సాంప్రదాయాలకు పునర్వైభవం అందించారన్నారు.నేటికీ వివేకానంద చూపిన బాటలో యావత్ భారతదేశం పయనిస్తుండటం గర్వకారణమన్నారు. అలాంటి మహనీయుల ఆశయాలను రాబోయే తరాలకు అందించడం మన బాధ్యతగా భావించాలని భావించారు. అదే సమయంలో వివేకానందుని బోధనలు పలువురికి ఆదర్శనీయమని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,ఉపసర్పంచ్ తాళ్ల విజయ్, పోతుగల్ ఉపసర్పంచ్ కోల హరీష్,గూడ భాను,తదితరులు పాల్గొన్నారు.

# ముంగిట విరిసిన ముగ్గుల పండుగ



**జనం సాక్షి రాయికల్:**సంక్రాంతి పండుగ సందర్భంగా శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. .ముగ్గులు వేయడం అంటే నేలను అలంకరించడం తో పాటు మన ఇంటి ఆచారాలను, సాంప్రదాయాలను గౌరవించడం . ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు ఎద్దండి నివేదిత రెడ్డి ,సు?ర సప్న 'పాతూరి ప్రణవి, సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లాల మల్లారెడ్డి' కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, జిల్లాల రాజిరెడ్డి, జిల్లాల గంగారెడ్డి, కుర్మ రాజేందర్ రెడ్డి, జిల్లాల గంగారెడ్డి, దమ్మ గంగారెడ్డి , ఎద్దండి రాజు రెడ్డి, లక్కడి రవీందర్ రెడ్డి, జిల్లాల సతీష్ రెడ్డి ,మోటకాడి లింగారెడ్డి, ముత్యం రాజు , మరియు శివాజీ రైతు గోనె రెడ్డి మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఓటర్ జాబితాను ప్రచురించిన కమిషనర్

**గోదావరిఖని, జనంసాక్షి :**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారనీ రామగుండం నగర పాలక సంస్థ తుది ఓటరు జాబితా సోమవారం ప్రచురించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహినీచిన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , టి పి బి ఓ లు హిమజ , సిందూజ పాల్గొని జాబితా ప్రదర్శించారు. మొత్తం అరవై డివిజన్లలో 1, 83, 049 ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 91, 441 , మహిళలు 91, 578 , ఇతరులు 30 ఉన్నారు.

## హిందూ యువసేన యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవం



**కథలాపూర్, జనవరి 12(జనం సాక్షి)**కథలపూర్ మండలం సిరికొండ గ్రామంలో హిందూ యువసేన (రుద్ర సేన)యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బిజెపి వేములవాడ నియోజకవర్గ నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మరియు మండల అధ్యక్షులు మాల్యాల మారుతీ,సర్పంచ్ ముదం రవి,ఉప సర్పంచ్ చిట్యాలి మల్లయ్య పాక్స్ ఏక్స్ చైర్మన్ కందారి జీవన్ రెడ్డి పూల మాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో యూత్ సభ్యులు, యువకులుపాల్గొన్నారు

## యూత్ క్లబ్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేత

**గోదావరిఖని, జనంసాక్షి :**జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం నెహ్రూ యువ కేంద్రం అండ్ మై భారత్ కేంద్ర కరీంనగర్ జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యూత్ క్లబ్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేశారు.

# పారిశుధ్యంతోనే ప్రజారోగ్యం

## సర్పంచ్ జ్యోతి లక్ష్మణ్



**ముత్తారం జనవరి 12(జనంసాక్షి)** పరిశుద్యం బాగుంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని గ్రామ సర్పంచ్ జ్యోతి లక్ష్మణ్ అన్నారు.సోమవారం ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో వివిధ వార్డులోని సమస్యలను తెలుసుకొని వార్డును సందర్శించారు.ప్రధాన సమస్య ఐన డ్రైనేజి వాటి పక్కనే చెత్త చెదారం,పిచ్చి మొక్కలను గమనించి అప్పటికప్పుడే పంచాయతీ కార్మికులను పిలిపించి వెంటనే వాటిని తొలగించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.. పరిశుద్ధ కార్మికులకు ప్రతి వార్డులో పరిశుద్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. డ్రైనేజి బాగుండాలి. మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.సమస్యలు ఏమైనా ఉంటే తమదృష్టికి తేవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల సభ్యులు పాల్గొన్నారు

# రోడ్డు వెంబడి చెట్ల తొలగింపు



**ముత్తారం జనవరి 12(జనంసాక్షి)**ముత్తారం మండలం పోతారం గ్రామంలో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల రోడ్డు నుండి జిల్లా పరిషత్ పాఠశాల బస్టాండ్ మధ్య రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను స్థానిక సర్పంచ్ ఊట్ల చరణ్ ఫ్రెంట్ బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో సోమవారం తొలగిం చారు.ఈ మార్గమధ్యలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి మూల మలుపుల వద్ద అధికంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించినట్లు ఆయన తెలిపారు. చలికాలం నేపథ్యంలో వాహనదారులు జాగ్రత్త వహించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో ప్రమాదాలు నివారించే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి తీగల సతీష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో డ్రా పద్ధతిన ఓపెన్ చేసిన టెండర్

**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పర్చేజ్ డిపార్ట్మెంట్ అద్వర్యంలో అద్దె ప్రాతిపదికన వాహనాలను నడపడానికి యూనిట్ రేటు విధానం క్రింద సివిల్ డిపార్ట్మెంట్ లో ఉపయోగించడానికి 5 సంవత్సరాల కాలానికి 10 టన్స్ సామర్థ్యం గల నాన్-టిప్పర్ 1 లారీ కొరకు, ఓపన్ కాస్ట్, గనులు, డిపార్ట్మెంట్ ల కొరకు 5 లారీలను ఆలాగే మ్యాన్ పవర్ (అన్ స్కిల్డ్) రోజుకు 4 గురు చొప్పున జిడికే 11 ఇంక్లైన్ కొరకు టెండర్ ద్వారా డ్రా తీయడం జరిగినది. ఈ డ్రా పద్దతిలో ఒక్కరు విజేత.. ముగ్గురు చొప్పున స్టాండ్ బై బిడ్డర్స్ ను ఎంపిక చేయబడినారు. ఈ కార్యక్రమం లో యస్. ఓ టు జియం చంద్ర శేఖర్, ఎజియం జితేందర్ సింగ్, డిజియంఫైనాన్స్ యస్.ధనలక్ష్మి భాయి, డిప్యూటి యస్.ఇ పర్చేజ్ సురేష్ కుమార్, పర్చేజ్ సిబ్బంది కాంట్రాక్టర్లు, సెక్యూరిటి సిబ్బంది, బిడ్డర్స్ తదితరులు పాల్గొన్నారు.



## నిరు పేద కుటుంబానికి ఆర్థిక చేయుత



**కమ్మర్పల్లిజనవరి12(జనంసాక్షి)**మండల కేంద్రం లోని ఇందిరమ్మ కాలనీ కి చెందిన గజ్జెల లత కొంతకాలంగా అనారోగ్యంతో మంచానికె పరిమితి అవడంతో కుటుంబ పెద్ద ఎవరు లేకపోవడంతో ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న గ్రామ యువత అందరూ కలిసి తలా ఇంత జమచేసి 15,100 రూపాయలు నగదు బియ్యం ,నూనె, పప్పులు నిత్యవసర వస్తువులుతో పటు లత కూతురికీ 2 జతల డ్రెస్సులు అందజేశారు.ఈ విధంగా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన యువతను గ్రామ ప్రజలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో నల్ల గణేష్ గుప్తా,జొన్నల భూషణ్ ,వేములవాడ జగదీశ్వర్,దులర్ కిషన్, రాజేందర్,మాల్యాల. సుభాష్ గౌడ్,స్టాలిన్ తదితరులు పాలుగున్నారు.

## రైస్‌మిల్లుల దోపిడిపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**ముత్తారం,జనవరి12(జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉచిత రేషన్ బియ్యం అందించేందుకు కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన వడ్లను మిల్లింగ్ చేసి ఎఫ్సిఐకి బియ్యం అందించాల్సిన రైస్ మిల్లర్ యజమానులు సీఎంఆర్ ఎగరేత పై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు.రైస్ మిల్లుల్లో ఇంత భారీ స్థాయిలో దోపిడి జరుగుతున్న దోపిడీకి సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు చూసి నట్లు వ్యవహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు.పేదలకు సరఫరా చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన వారిని ఎవరు కాపాడుతున్నారో,ఎందుకు అట్టి ఎగవేత దారులపై ఇప్పటికీ సమగ్ర విచారణ కొనసాగించడం లేదని తెలిపారు.

## రాజ్యాంగం ప్రాథమిక హక్కులు అమలు కావడం లేదు



**పెద్దపల్లి జనవరి 12 (జనం సాక్షి)**: పెద్దపల్లి జిల్లాలో భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఏవీ సరిగా అమలు కావడం లేదని అఖిల పక్ష సంఘాల ఐక్యవేదిక నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు ఈ అంశాలను ప్రస్తావించి భవిష్యత్ కార్యాచరణపై పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర నాయకులు మైస రాజేశం, ఎస్సీ ఎస్టీ సింగరేణి నాయకులు పులి మోహన్ మాట్లాడుతూ గత కొంతకాలంగా జిల్లాలో మహిళల రక్షణ, మానవ హక్కుల, పౌర హక్కుల చట్టాలు, ఎస్సీ,ఎస్టీల రక్షణ కోసం రూపొందించిన అత్యాచార నిరోధక చట్టాలు ఏమాత్రం వర్తించడం లేదన్నారు. ఈ వైఫల్యానికి సంబంధించి తమ వద్ద అనేక సాక్ష్యాధారాలు ఉన్నాయని తెలిపారు. బాధితులకు న్యాయం చేయకుండా వారిపైనే కేసులు పెడుతూ అన్యాయానికి గురి చేయడం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలను తక్షణమే అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని, పాలకులను డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా త్వరలో పెద్దపల్లి కలెక్టరేట్ ముట్టడితో సహా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో డీఎస్పీ నాయకులు కనకం గణేష్, ఎస్సీ ఎస్టీ నాయకులు దుర్గం నర్సయ్య, ఆల్ ఎంప్లాయిస్ నాయకులు బచ్చలి రాజయ్య, ఎస్సీ ఎస్టీ మాజీ విజిలెన్స్ సభ్యులు కొంకటి లింగమూర్తి, అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాలు భవాని, రామిళ్ల శారద, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ వాసికి డాక్టరేట్

**చందుర్తి( జనం సాక్షి ):** మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సూత్రపు శ్రీనివాస్ పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ ఈ నెల 9 న జరిగిన 12 వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ డా. రష్మీ సక్సేనా, డా. పిల్లి గోవిందయ్య పర్యవేక్షణలో ఎక్స్‌ట్రాక్షన్, ఫార్మాస్యూటికల్ అండ్ ఫార్మకో ఇన్‌ఫార్మాటిక్స్ ఎవల్యూషన్ అఫ్ ఆక్టివ్ కాన్స్టిట్యూయెంట్స్ అఫ్ ద లుబెర్గియా లాటిఫోలియా అస్ యాంటీ డయాబెటిక్ ఏజెంట్స్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ డిగ్రీ సాధించారు. శ్రీనివాస్‌ను సర్పంచ్ మరాఠి మల్లిక్ , ఉపసర్పంచ్ పూదూరి జీవన్ రెడ్డి, మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, తిరుపతి, గుర్రం శ్రీనివాస్ లతో పాటు గ్రామస్తులు అభినందించారు.

## మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా నామిని రాజిరెడ్డి -ప్రధాన కార్యదర్శిగా కోదాటి సాయి కిరణ్



**సుల్తానాబాద్,జనవరి 12(జనం సాక్షి):** సుల్తానాబాద్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా మండలంలోని నారాయణరావుపల్లి గ్రామ సీనియర్ సర్పంచ్ నామని రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కోదాటి సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా ఏరుకొండ స్రవంతి, అబ్బోజు కవిత, కోశాధికారిగా జూపల్లి సందీప్ రావు, సహాయ కార్యదర్శిగా ఉప్పు లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో మండలంలోని సర్పంచులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాశరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత దన్నాయక్ దామోదర్ రావు,రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, తదితరులు హాజరయ్యారు. మండలంలోని సర్పంచులు వీరగోని రమేష్ గౌడ్, చిన్నయ్య, అట్ల కుమార్, మేకల పోశం, కర్రె గట్టయ్య, గుండేటి దేవేందర్, ఓగుల పూజ, ఏరుకొండ స్రవంతి, శ్రీరంగారావు, గుడికందుల భాగ్యలక్ష్మి, ఉప్పు లక్ష్మి, కొత్తూరి స్వరూప రవీందర్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నామని రాజిరెడ్డి మాట్లాడుతూ మండలంలో సర్పంచుల సమస్యలపై స్పందిస్తానని, సర్పంచులకు ఏ ఇబ్బంది వచ్చిన స్పందిస్తానని తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరు కోసం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఫోరం మండల రాజిరెడ్డిని పలువురు ఘనంగా శాలువాతో సత్కరించారు.

## ఎమ్మెస్సార్ మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ క్లబ్ గ్రౌండ్ లో పాలకుర్తి మండలం లోని అన్ని గ్రామాల టీంలతో ఎమ్మెస్సార్ పాలకుర్తి మండల స్థాయి క్రికెట్ పోటీలను డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర సమ్మయ్య మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారులను వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరమైనది అని అభివర్ణించారు. క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంచుతాయి అని అన్నారు అదే విదంగా ఫిజికల్ ఫిట్ నెస్ తో పాటు మెంటల్ ఫిట్ నెస్ కూడా స్ట్రాంగ్ గా ఉంటుంది అని అన్నారుఐపీఎల్ తరహాలో ఎమ్మెస్సార్ మండల స్థాయి క్రికెట్ క్రీడాకారులను వారి ప్రతిభ బయటకు తీసే సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కొనసాగడం అదుర్స్ అని ఈ సందర్భంగా ఆయన అన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగాధర రమేష్ గౌడ్,కొత్తపల్లి సర్పంచ్ తోట మహే, గుడిపల్లి సర్పంచ్ కసర్ల కారణాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అసంపెల్లి వాసు, గుజ్జల కుమార్, మాజీ ఎంపీటీసీ దేవి లక్ష్మీనర్సయ్య,పాత రవీందర్,ఉపసర్పంచ్ సారయ్య నాయక్, మాజీ ఉపసర్పంచ్ బాలాగోని కుమార్ గౌడ్, బాధవత్ శంకర్ నాయక్,సంపంగి నర్సింహులు, తలారి శంకర్, పరికిపశీడ్ల రాము, వివిధ గ్రామాల వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపులపైన కలెక్టర్ ఫిర్యాదు

**ముస్తాబాద్ జనవరి 12 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం లో 5సంవత్సరాల క్రితం త్రాగునీరు సరఫరా మిషన్ భగీరథ ద్వారా పైపులు సరఫరా చేయబడ్డాయి. అయితే అధికారులు మరియు కొంత మంది ప్రజాప్రతినిధులు ఈ పైపులను పూర్తిగా వినియోగించకుండా పాత పైపులనే మిషన్ భగీరథ పనిలో ఉపయోగించి మిగిలిన కొత్త పైపులను రహస్యంగా ఒక ప్రైవేటు స్థలంలో దాచిపెటరని సమాచారం. ఈ వ్యవహారంలో పాల్గొన్న అధికారులు సంబంధిత వ్యక్తులు తమ అధికార దుర్వినియోగంతో గ్రామ ప్రజలను బెదిరించి నిజాలు బయటపడకుండా అడుకుంటున్నారు. ఇట్టి ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసి అక్రమంగా సంపాదించికున్న వారిపైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు ద్వారా తెలియజేశారు గ్రామస్తులు. వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరినట్లు సమాచారం



## జాతర టెండర్లను తెరిచిన ఎండోమెంట్ అధికారులు



**బోధన్, జనవరి 12 ( జనం సాక్షి ) :** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరములో మహా శివరాత్రి జాతర 2026 సందర్భంగా ఏర్పాట్ల కొరకు సీల్డ్ కొటేషన్లను సోమవారం తెరిచారు. ఈ కొటేషన్లను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కమల పర్యవేక్షణలో తెరవడం జరిగింది. ఈ మేరకు తక్కువగా ఉన్న కొటేషన్లు రంగులు 95,300 రూపాయలు, క్యూ లైన్లు 38,000 రూపాయలు, లైటింగ్ సౌండ్ సిస్టం 78,000 రూపాయలు, పువ్వుల అలంకరణ: 24,116 రూపాయలు, టెంట్స్ 35,000 రూపాయలు రాగా కొటేషన్లు ఆమోదం కొరకు పంపడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి నాయకం రాములు వివరించారు. ఈ కార్యక్రమంలో కొటేషన్ దారులు పాల్గొన్నారు.

## కోరమండల్ ఆధ్వర్యంలో పెగడాపల్లి గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**బోధన్, జనవరి 12 ( జనంసాక్షి )** : బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో సోమవారం కోరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు జిల్లా పరిషత్ పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోరమండల్ కంపెనీ మహిళలకు ముగ్గులు పోటీల నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. అనంతరం విజేతలకు కార్యక్రమంలో ఉప సర్పంచ్ షబ్బీర్, గ్రామస్తులు పోతరెడ్డి, మంద నాగరాజు లక్ష్మారెడ్డి, కోరమండల్ కంపెనీ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# లింగంపల్లి గ్రామంలో ఆర్థిక -- సామాజిక -- ఆరోగ్య సర్వే ప్రారంభం



**సదా శివనగర్ జనవరి 12 (జనం సాక్షి)**ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి)స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లింగంపల్లి గ్రామంలో నివసిస్తున్న ప్రజల జీవన స్థితిగతులను సమగ్రంగా అర్థం చేసుకునే ఉద్దేశంతో ఆర్థిక, సామాజిక మరియు ఆరోగ్య సర్వే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సర్వే ద్వారా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ప్రభుత్వ మరియు వివిధ సంక్షేమ సంస్థల పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడేలా అవసరమైన కార్యక్రమాలు రూపొందించడానికి ఈ సర్వే ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు -- ప్రభుత్వానికి మధ్య ఒక వారధిగా నిలుస్తూ, గ్రామ సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పలు అభివృద్ధి చర్యలు చేపట్టనున్నారు. అనంతరం సర్వే పోస్టర్ లను ఉప సర్పంచ్ ఎడ్ల గంగారం గ్రామ ప్రజలు యువత ఆవిష్కరించారు. కార్యక్రమ వివరాలు:కార్యక్రమం పేరు: లింగంపల్లి గ్రామ ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సర్వేప్రారంభ తేదీ: 12 జనవరి 2026ముగింపు తేదీ: 19 ఫిబ్రవరి 2026ప్రదేశం: లింగంపల్లి గ్రామంగ్రామ ప్రజలందరూ ఈ సర్వేకు సహకరించి, అవసరమైన సమాచారం అందించి, తమ అభివృద్ధికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్‌లను విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు(వివోఏ) సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేఘమాల, శైలజ,సుమలత, సంధ్య, సరిత, భాగ్య, స్వప్న, శ్రీహర్షిత పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## 12 వ వార్డులో సందర్శించిన సర్పంచి మట్ట వెంకటేశ్వర్ రెడ్డి



**ముస్తాబాద్ జనవరి 12 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రతి వార్డును సందర్శించి గ్రామ సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకుంటున్న గ్రామ సర్పంచి మట్టా వెంకటేశ్వర్ రెడ్డి. దగ్గరుండి పనులు చూసుకుంటున్న వార్డు సభ్యులు శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమేష్, బిక్షపతి, మిగతా వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉన్నారు

## ఎడపల్లిలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



**ఎడపల్లి, జనవరి 12 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో స్వామి వివేకానంద కమిటీ అధ్యక్షులు శంకర్ చారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నయాబాదిలోని స్వామి వివేకనంద విగ్రహంకు ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, నాయకులు మల్లెపూల శ్రీనివాస్, ఆత్మేల శ్రీనివాస్, కట్కం సుధాకర్, గుంజరీ రెడ్డి, నెల్లి రాజు, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ ఎమ్మెల్యేను ఆహ్వానించిన పెతిక సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ



**బోధన్, జనవరి 12 ( జనంసాక్షి ) :** ఈనెల 19వ తేదీన సోమవారం పెరిక సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పెరిక కులం ముద్దు బిడ్డ పాయల్ శంకర్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెతిక సంఘం కమిటీ అధ్యక్షులు మైదం రాజన్న, ప్రధాన కార్యదర్శిగా అల్లే రమేష్, కుంచాల రాజు, మాజీ ఎంపీపీ సత్యనా రాయణ,అరుణ్ కుమార్, సర్పంచ్, సిహెచ్ గంగారం, ఇ.రమేష్, గంగారెడ్డి, చిన్న రాజన్న, మరియు వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## వైన్స్ నుండి బెల్ట్ షాపుకు మందు సరఫరా



**ముస్తాబాద్ జనవరి 12( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని 22 గ్రామాలకు ముస్తాబాద్ నుండి బెల్ట్ షాపులకు మందు తరలిస్తున్న వైన్స్ నిర్వాకులు ఒక్కొక్క ఫుల్ బాటిల్ కు 10 నుండి 20 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు గ్రామాలలో ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారులు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆరోపణ చేస్తున్నారు. ప్రతి గ్రామంలో వార్డ్ లో బెల్టు షాపు నిర్వహించారు. బెల్ట్ షాప్ ముందు నుండి మహిళలు పోవాలంటే జరుగుతున్నారు. గ్రామాలలో మందు ఏరులై పారుతున్న ప్రజల కోసం అధికారులు పనిచేయడం లేదని ఆరోపణలు వినబడుతున్నాయి

## సర్పంచ్ ఉప సర్పంచ్‌కి ఘన సన్మానం



**పిట్లం జనవరి 12(జనం సాక్షి)**పిట్లం మండల పరిధిలోని తిమ్మానగర్ గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ను అలాగే ఉప సర్పంచ్ వీరయ్య యాదవ్ లను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నల్లాల వినయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తిమ్మా నగర్ పెద్దలు మరియు యువకులు అందరి సహకారంతో ముందుకు వెళ్లి తిమ్మా నగర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపాలని వినయ్ కుమార్ వెల్లడించారు ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశానికి పట్టుకొమ్మలు గ్రామ పంచాయతీ లు అని ఆయన వెల్లడించడం జరిగింది అలాగే వార్డు మెంబర్ సభ్యులందరికీ కూడా ఆయన అభినందించడం జరిగింది

# వివేకానంద బోధనలే యువతకు దిక్సూచి



**బోయిన్ పల్లి జనవరి 12 (జనం సాక్షి)**స్వామి వివేకా నంద 163వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయిన్ పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ నాయకత్వంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద బోధనలను స్ఫూర్తిగా తీసుకుని యువత వికసిత భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్, బోగోజి మనోజ్, ఐలయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రిపొన్నం ప్రభాకర్ చొరవతో గజ సింగవరం గ్రామానికి ఎక్స్‌ప్రెస్ బస్ స్టాప్ మంజూరు



**గంభీరావుపేట జనవరి 12 (జనం సాక్షి):**గజసింగవరం గ్రామంలో రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో ఎక్స్‌ప్రెస్ బస్ స్టాప్ మంజూరైన సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతగా మాజీ కేడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్రావు ఆధ్వర్యంలో గజ సింగవరం గ్రామ సర్పంచ్ ఉమా రెడ్డి విమల శంకర్ రెడ్డి రాజేశ్వరరావు నగర్ గ్రామ సర్పంచ్ పిట్ల బాబు మల్లుపల్లి గ్రామ సర్పంచ్ బొల్లు సత్తయ్య గోరంటాల సర్పంచ్ ఎర్రం లతీక అంజిరెడ్డి రత్నగిరి పల్లె సర్పంచ్ అనిల్ ఉప సర్పంచులు కాపుర వేణి భాస్కర్ గొల్లని నరసింహులు ప్రజా ప్రతినిధులుకరీంనగర్ ఆయన నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎక్స్‌ప్రెస్ బస్ స్టాప్ మంజూరుతో గజసింగవరం గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం కప్ సందర్భంగా టార్చ్ లైట్ ర్యాలీ



**మంథని, (జనంసాక్షి) :** పెద్ద పల్లి జిల్లా కమాన్‌పూర్ మండల ంలో సీఎం కప్ 2025--26 క్రీడా వేడుకలకు ఘనంగా శ్రీకా రం చుట్టారు. ఈ సందర్భ ంగా నిర్వహించిన టార్చ్ లైట్ ర్యాలీతో క్రీడా పోటీలకు అధికా రికంగా ఆహ్వానం పలికా రు. జనవరి 17 నుంచి 22 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగా విభాగాల్లో ఉత్సాహంగా పోటీలు జరగనున్నాయి. ఎంపీడీవో ప్రియాంక మాట్లాడుతూ, ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు సీఎం కప్ అధికారిక వెబ్‌సైట్, మీ సేవ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఫోటో, ఆధార్ కార్డు, వయస్సు ధృవపత్రం అప్లోడ్ చేయడం తప్పనిసరి అని తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకుండా పోటీల్లో పాల్గొనే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈ టార్చ్ ర్యాలీలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఏ. సురేష్, పీఈటీ సంఘాల ప్రతినిధులు వి. సురేందర్, దాసరి రమేష్, షఫియుద్దీన్, బి. వాసు, బి. సత్యనారాయణతో పాటు ప్రణయ్ కుమార్, ఎన్. శ్రీనివా స్, శివ, మధుకర్, పీడీలు, పీఈటీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ క్రీడా సంబరం యువతలో ప్రతిభను వెలికి తీయనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు



**గంభీరావుపేట జనవరి 12 (జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీ రావుపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ముందుగా సర్పంచ్ మల్లు గారి పద్మ పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని వారిని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బోధనలు పారదర్శకతను స్ఫూర్తిని నింపుకోవాలని జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం వంటి వివేకానందుడి ఆశయాలను కొనసాగించాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు వివిధ పార్టీల నాయకులు యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## వినియోగదారునికి నాణ్యమైన బొగ్గు అందించాలి

### క్వాలీటి జీఎం సుజాయ్‌మజుందార్

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 12 (జనంసాక్షి) :**
సింగరేణి ద్వారా వివిధ సంస్థలకు సరఫరా చేసే బొగ్గు నాణ్యతగా ఉండాలని ఆర్జీ రీజియన్ (క్వాలీటీ) జీఎం సుజాయ్ మజుందార్ అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. సోమవారం ఆర్జీ-2 ఏరియా వకీలుపల్లి గనిని సందర్శించి బొగ్గు నాణ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు నాణ్యత తగ్గకుండా తగు జాగ్రత్తలను తీసుకొని వినియోగదారుని మన్ననలు చూరగొనాలన్నారు. ఈ సంవత్సరం నాణ్యతా వారోత్సవాల్లో రెండవ స్థానం సాధించిందని ఇదే ఒరవడిని కొనసాగిస్తు నాణ్యతలో మొదటి స్థానం సంపాదించాలని పేర్కొన్నారు. ఆనంతరం అధికారులతో కలిసి గనిలోకి దిగి పని స్థలాలను పరిశీలించారు. రక్షణ సూత్రాలను తూచ తప్పకుండా పాటించాలని సూచించారు. ఆయన వెంట డీజీఎం(క్వాలిటీ) సుభాష్, గని ఏజెంట్ నెహ్రు, గని మేనేజర్ రవికిరణ్ ఉన్నారు.

## గెలిచిన సంఘాల కాలపరిమితి ముగిసింది

- వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి
- ఆర్జీ-2 ఏరియా హెచ్ఎంఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు రమేష్

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 12 (జనంసాక్షి) :**
సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల కాలపరిమితి ముగిసిందని వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సోమవారం వీకేపీ గని మేనేజర్ రవికిరణ్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని డివిజన్ ఉపాధ్యాక్షుడు దావు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు సంఘాల కాలపరిమితి ముగిసిందని అన్ని యూనియన్లను సమానంగా పరిగణించాలని కోరడం జరిగిందన్నారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘంగా ఐఎన్‌టీయూసీలు గత ఎన్నికల మ్యానిఫేస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, గెలిచిన సంఘాలు కార్మిక హక్కులను పట్టించుకోక పైరవీలకే పరిమితమయ్యారని తెలిపారు. వెంటనే సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని యాజమాన్యాన్ని కోరారు. వితని పత్రాన్ని అందజేసిన వారిలో గని ఫిట్ సెక్రటరీ సురేష్, అమీర్ పాషా, సెంట్రల్ ఉపాధ్యాక్షుడు అయాజోద్దీం, రాజేందర్, నరేష్, రమేష్, శ్రీకాంత్, సంపత్, జితేందర్ తదితరులు ఉన్నారు.

## దేవాలయానికి రూ.10వేల అందించిన మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్



**రామగిరి, జనంసాక్షి :** సెంటినరీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయానికి సోమవారం మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్ రూ.10వేలు విరాళంగా అందించారు. ఆర్జీ-3 లో ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టు నిర్వహిస్తున్న మాక్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్ ను ఇటీవల దేవాలయం సభ్యులు కలిసి ఆలయ అభివృద్ధికి సహకరించగలరని కోరగా రూ.10 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సెక్యూరిటీ కాంట్రాక్టర్ మహంత్ అర్జున్ కుమార్ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ రావికంటి గుండయ్య, వైస్ చైర్మన్ గుండ శంకరయ్య, గుండ శంకరయ్య, మాజీ చైర్మన్ దొంతుల సురేష్, కేశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి జనవరి 12:(జనంసాక్షి)**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కనిపిస్తున్న పోలీస్



**వేములవాడ రూరల్, జనవరి 12 (జనంసాక్షి):**
వేములవాడ రూరల్ పోలీస్ ల ఆధ్వర్యంలో సోమవారం రూరల్ మండలంలోని గ్రామాలలో సైబర్ నేరాలపై ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సైబర్ నేరాల పోస్టర్ లను ముఖ్య కూడళ్ళు, ఆటోలకు అంటించారు. ఈ సందర్భంగా సైబర్ వారియర్, కానిస్టేబుల్ గొడిసెల రాజశేఖర్ గౌడ్ ముఖ్యంగా “ఓ టీ పి ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, ఏ పి కే ఫైల్ స్కామ్, బెట్టింగ్ ఆప్స్,ఆన్లైన్ షాపింగ్ స్కామ్, మహిళ ల రక్షణ కు సంబందించిన డేటింగ్ యాప్ మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, సంబంధించిన నేరాలు వంటి అంశాలపై విద్యార్థులకు/ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్‌లకు స్పందించకూడదని సూచించారు. ఏవైనా సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ క్రైం హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

**సరోజ -సత్యనారాయణ(బిసి మహిళ రాష్ట్ర ప్ర కార్యదర్శి..**

**మూలసాలలో సర్పంచ్ శ్వేత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..**

**పెద్దపల్లి జనవరి 12 (జనంసాక్షి)**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరోజ సత్యనారాయణ పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలం మూలసాలలో గ్రామ పంచాయితీ, సర్పంచ్ జూపాక శ్వేత--వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అందమైన రంగవల్లులు అలంకరించారు. మహిళలు వేసిన ముగ్గులు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి సర్పంచ్ శ్వేత-వెంకటేష్, బీసీ నాయకురాలు సరోజ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవేని అశోక్ యాదవ్ ,వార్డు సభ్యులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు..





### రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్

## సద్వినియోగం చేసుకోండి

### ఏ. ఓ లావణ్య

**మల్లాపూర్, జనవరి 12(జనంసాక్షి)**
మండలంలోని గుండంపల్లి రామదాసపేట్ మొగిలిపేట్ దామరాజ్ పల్లి గ్రామాలలో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ కార్డుతో గుర్తింపు ఇచ్చి 14 నంబర్లతో విశిష్ట సంఖ్య ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. భూమి ఉన్న ప్రతి రైతులకు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ ఐడి అనుసంధానం చేయబడుతుంది. కావున పీఎం కిసాన్ లబ్ధిదారులు తర్వాత వచ్చే విడత పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రైతులు ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ తో లింకు చేయబడిన ఫోను తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మీసేవ వద్ద చేయించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ సంధ్య వినీత వైష్ణవి పంచాయతీ సెక్రెటరీ నారాయణ .ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్ రైతులు రమేష్ జంబుక భూమేష్ ,గుర్రపు చిన్న గంగారెడ్డి ఎర్రంశెట్టి సతీష్, వంగ రాజారెడ్డి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ జనవరి 12 (జనంసాక్షి) :** పట్టణములోని ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. భారతీయ సనాతన ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తాపసి తన సందేశాల ద్వారా భారత జాతిని జాగృతం చేసిన ఋషి అణువణువున దేశభక్తిని, ధార్మిక శక్తిని చాటిన దేవర్షి, యువతకు మార్గదర్శియన్నారు. జనత యువ మోర్చా 8వ కాలనీ మండల అధ్యక్షుడు ఐలవేణి అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో రామంచ శ్రావణ్, అఖిల్ గౌడ్,సురేష్ పటేల్, లింగం నాయక్, జంగపెల్లి అరవింద్, అనిల్, సాయి, శివ, జితేంద్ర, ప్రవీణ్, ప్రణవ్,గని, బుర్రి అఖిల్,సాయి జస్వంత్, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం కార్పొరేషన్ పరిధి జనగామలో బీజేపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్వామి జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ సేవకు అంకితమవ్వాలని, క్రమశిక్షణతో కూడిన జీవితం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, సేవ, దేశభక్తి మార్గంలో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుల్వ లక్ష్మీనారాయణ,లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, కోడూరి రమేష్,మచ్చా విశ్వాస్, మధరబోయిన రాకేష్, అందే రాజ్‌కుమార్, బూడిద హర్ష, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొని స్వామి వివేకానందకు ఘన నివాళులు అర్పించారు.

# సోషల్ మీడియా పోస్టులపై రాష్ట్ర డీజీపీ : సీపీలకు ఫిర్యాదు

## విలేకరుల సమావేశంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, (జనంసాక్షి) :**
గత మూడేళ్లుగా తన కుటుంబంపై సోషల్ మీడియాలో దుర్భాషలాడుతూ పెట్టిన పోస్టులపై రాష్ట్ర డీజీపీ, సీపీ, ఎస్పీలకు ఫిర్యాదు చేసినట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వెల్లడించారు. సోమవారం మంథని లోని తన రాజగృహ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆనాడు జ్యోతి రావుపూలే బ్రాహ్మణ పాలనతో ఎలాంటి ఇబ్బందులు పడ్డారో ప్రస్తుతం తాము అదే రీతిలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, వందేళ్లనాటి కాలం మళ్లీ పునరావృతం అవుతోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లతో పాటు అంతకు ముందు ఏడాదిగా తమ తన భార్య కూతురుతో పాటు తనపై సోషల్ మీడియా వేదికగా దుర్భాషలాడుతున్నారని అన్నారు. తాను ఆనాడు బీసీ సామాజికవర్గం నుంచి ఎదిగిన బిడ్డగా చట్టం చూసుకుంటుందని ఓపిక పట్టానని, కానీ రోజురోజుకు వారి ఆగడాలు మితిమీరు తున్నాయని అన్నారు. తనపై ఇంత కక్ష్య కుట్రలు ఎందుకని ప్రశ్నించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలేను అర్థం చేసుకున్న కనుకనే మా వాళ్ల మీదకు గొడవకు పోవడం లేదన్నారు. కానీ ప్రజాస్వామ్యబద్దంగా ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధి ప్రజల పక్షాన ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా



తిట్టిపించడం ఎంతవరకు సమంజసమన్నారు. తాను ఏనాడు బ్రాహ్మణులను కించపర్చలేదని, ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధిని ప్రజా స్వామ్యబద్దంగా ప్రశ్నిస్తున్నానని ఆయన అన్నారు. చిత్తశుద్ధి ఉంటే వాటికి సమాధానం చెప్పాలే కానీ తన సామాజికవర్గ వాళ్లతో తిట్టిస్తున్న తీరుపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నిం చారు. అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలంలో ఇద్దరికైనా ఇండ్లు కట్టించారా, నలుగురికి ఉద్యోగా లు ఇప్పించారా, ఒక్క ఇండస్ట్రీ తీసుకువచ్చారా అని మంథని ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే బ్రాహ్మణ సంఘం స్పందించడం విడ్డూరంగా ఉందన్నారు. తనపై తన కుటుంబంపై బూతులు పెడుతున్నా వాటిని ఎందుకు కంట్రోల్ చేయడం లేదన్నారు. 80శాతం పైబడి ఉన్న మా సామాజిక వర్గ ప్రజలు ఓట్లేస్తే 40ఏండ్లుగా అధికారంలో ఉంటూ ఈ ప్రాంతాన్ని చీకట్లో ఉంచుతున్న విషయం మీకు కనబడటం లేదా అని ప్రశ్నించారు.



# లంబాడిపల్లెలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు..

## విజేతలకు బహుమతులను అందజేసిన సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి

చిగురుమామిడి **(జనంసాక్షి):** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను పెద్ద ఎత్తున నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను చాటారు.తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు తగ్గట్టుగా ముగ్గులు వేసి పలువురిని ఆకట్టుకున్నారు.ఈ ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ప్రారంభించి గెలుపొందిన వారికి బహుమతు లను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి,వార్డు మెంబర్లు నల్లాల మధుసూదన్ రెడ్డి,జెట్టి సంపత్,జీల స్రవంతి, నాగెల్లి కళావతి,ఆది శ్రీకాంత్, చందబోయిన శ్రీలత,మందా లక్ష్మణ్,గ్రామ ప్రజలు, మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పోటిల్లో పాల్గొన్న వారికి గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# ఆర్మేనియాలో మృతి చెందిన బోయిన్ పల్లి యువకుడి మృతదేహం తరలింపునకు బండి సంజయ్ చొరవ

**బోయిన్ పల్లి జనవరి 12 (జనంసాక్షి)**
బోయిన్ పల్లి మండల కేంద్రానికి చెందిన మేకల ప్రవీణ్ అనే యువకుడు ఉపాధి కోసం ఆరు నెలల క్రితం యూరప్ దేశమైన ఆర్మేనియాకు వెళ్లాడు. అక్కడ ఈ నెల 10 తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రవీణ్ మృతి చెందాడు. ప్రవీణ్ మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్‌ను సంప్రదించారు. విషయం తెలుసుకున్న వెంటనే బండి సంజయ్ విదేశాంగ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ప్రవీణ్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి తరలించేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని విదేశాంగ శాఖను కోరారు.ఈ సందర్భంగా శోకతప్త హృదయాలతో ఉన్న ప్రవీణ్ కుటుంబ సభ్యులకు బండి సంజయ్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# మాజీ సర్పంచ్ ఎంపీటీసీలకు సన్మానం.

**మల్లాపూర్,జనవరి12 (జనంసాక్షి)**
మండలంలోని సాతారం గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, మాజీ ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్ లను సన్మానించిన నూతన గ్రామపంచాయతీ కార్యవర్గం, సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్,బేతిజగన్ రెడ్డి ఉపసర్పంచ్ ,వార్డుసభ్యులు, పంచాయితీ కార్యదర్శి వినోద్ వారిని సన్మానించారు. అలాగే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ను ఉపసర్పంచ్ లను మాజీ ఎంపిటిసి,మాజీ సర్పంచ్ లు సన్మానించారు.



# హౌసింగ్ బోర్డ్ గ్రంధాలయంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

**కరీంనగర్, జనవరి 12 (జనంసాక్షి) :**
సోమవారం రోజు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని గ్రంధాలయంలో స్వామి వివేకానంద 164వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ ఆకుల పద్మ ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ... స్వామి వివేకనంద ఎందరికో యువతకు పూర్తి ప్రదాత అని, ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగిన యువత ఈ దేశానికి ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ వివేకానందుల్లా ఆలోచించాలని మన సంస్కృతి సాంప్రదాయాలను వివిధ ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నతనేత వివేకానంద అని వారు కొనియాడారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవిసి నివాళులర్పించినారు. అనంతరం వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పందన బాబు, శంకరాచారి, ఉదయ్, ఎన్.సుదర్శన్ రెడ్డి, రాజేందర్, లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, భాస్కర్ రెడ్డి, సురేష్, శ్రీధర్, సంజీవ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# లోక బాపు రెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్ కుమార్

**కథలాపూర్, జనవరి 12(జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలోని మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి తల్లి నర్సవ్వ ఇటీవలే మరణించగా వారి స్వ గ్రామం భూషణ్ రావుపేట లో కుటుంబని పరామర్శించి,నర్సవ్వ చిత్ర పటం వద్ద నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపిన మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ




జడ్పీ చైర్మన్ తుల ఉమా జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు వారి వెంట సర్పంచ్ లు నాగం భూమయ్య, బద్దం మహేందర్ రెడ్డి,కమ్మం పెల్లి గంగ పోచయ్య,మరియు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండారపు సౌజన్య గంగాధర్, వైస్ చైర్మన్స్ నాం పెల్లి లింబాద్రి,సోమ దేవేందర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ రఫీ, మండల శాఖ మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్,మండల నాయకులు వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మండల,గ్రామ స్థాయి నాయకులు తదితరులు ఉన్నారు

# డివిజన్ ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం నిధులు కేటాయించాలి

## మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసిన మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ ప్రెస్ భవన్ నిర్మాణం కు స్థలంతో పాటు నిధులు కేటాయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు సోమవారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం వినతిపత్రం అందజేశారు. సోమవారం మంథని పట్టణానికి విచ్చేసిన సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు జర్నలిస్ట్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి స్థలంతో పాటు నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో డివిజన్ ప్రెస్ భవన్ కు స్థలం కేటాయించాలని, వెంటనే మంథని ఆర్డీఓ సురేష్ ను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. అదే విధంగా జర్నలిస్టులు ఎదురుకుంటున్న సమస్యల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్ట్ సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని మంత్రి



తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు డివిజన్ క్లబ్ బృందం శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్, సహాయ కార్యదర్శులు మాటేటి కుమార్, మాదరబోయిన కిషన్, సభ్యులు మహావాది సతీష్, రామడుగు శ్రీనివాస్, అరిగేలా నారాయణ, ఏగోళపు సంతోష్, మంథని లక్ష్మన్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత కారణాలతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నా!!

○నా రాజకీయ ప్రస్థానం లో ఎన్నో పదవులు చేశా!! ○స్వర్గీయ గిట్ల ముకుంద రెడ్డి మా గురువు!!
○ఆనాటి రాజకీయాలు నేడు లేవు!! ○కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎంపీటీసీ సభ్యులు పురం ప్రేమ్చందర్రావు

**సుల్తానాబాద్,జనవరి 12(జనంసాక్షి):** తను పత్రిక పాత్రికేయునిగా ప్రారంభమైన నా జీవితం తర్వాత రాజకీయాలలో ముఖ్య భూమిక పోషించి ఎన్నో పదవులు చేపట్టానని, గత పది నెలల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానని పూసాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు పురం ప్రేమ్చందర్రావు తెలిపారు. సోమవారం స్థానిక వైశ్య భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పురం చందర్రావు మాట్లాడుతూ మా గురువు గిట్ల ముకుంద రెడ్డి వద్ద చాలా సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో సేవ చేశానని, అటు తరువాత గిట్ల ముకుంద రెడ్డి టీ ఆర్ ఎస్ లోకి వెళ్లిన అనంతరం గిట్ల తర్వాత, రెండుసార్లు దాసరి మనోహర్ రెడ్డి విజయానికి కృషి చేశానని, తరువాత 10 నెలల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన నేను వ్యక్తిగత కారణాలతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని, తాను ఏ పార్టీలో చేరబోనని పురం ప్రేమ్చందర్రావు స్పష్టం చేశారు. తాను రాజకీయాలలో క్షేత్రస్థాయిలో మంచి అనుభవంతో పనిచేసే ఎంపీటీసీగా, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షునిగా, జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఇంకా



అనేక పదవులు చేపట్టి న్యాయం చేశానని తెలిపారు. నేటి స్వార్థ కుల్లు పట్టిన రాజకీయాలుగా తయారై రాజకీయ నైతిక విలువలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజీనామాకు ఎ లాంటి కారణాలు లేవని, వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నానని ప్రేమ్ చందర్రావు తెలిపారు.



## సర్పంచి పాలకవర్గాన్ని సన్మానించిన బిజెపి నాయకులు కరెడ్ల మల్లారెడ్డి

**ముస్తాబాద్ జనవరి 12 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలంలోని చికోడు గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి కొత్త పాలకవర్గాన్ని సన్మానించిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కరెడ్లమల్లారెడ్డి గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు ఉపసర్పంచ్ఆస రంజిత్, వార్డ్ మెంబర్ కరెడ్ల సునంద బాధా నరేష్ ,గున్నాల వెంకటస్వామి గౌడ్, మిగతా వార్డ్ మెంబర్స్ అందరికీ సన్మానం చేయడం జరిగింది.

## వీణవంక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మినీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు 50 సంవత్సరాల ఆహ్వాన పత్రికను అందజేసిన యఫ్ టీవీ అధినేతపాడి ఉదయ్ నందన్ రెడ్డి

**వీణవంక జనవరి 12(జనంసాక్షి):** వీణవంక తెలంగాణ రాష్ట్రంలో మినీ మేడారం పేరు ప్రసిద్ధి చెందిన వీణవంక సమ్మక్క- సారలమ్మ జాతర రెండు సంవత్సర ఒకసారి పాడి రామకృష్ణారెడ్డి,పాడి ఉదయ్ నందన్ రెడ్డి,ల ఆధ్వర్యంలో సమ్మక్క సార లమ్మ మినీ మహా జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. 2026 సంవత్సరంలో జరగబోయే సమ్మక్క-సారలమ్మ జాతర 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇదే నెల 28 నుండి ప్రారంభం అవుతున్న ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహిస్తున్నామని యఫ్ టీవీ అధినేత సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వీణవంకలోజరిగే మినీ మేడారం జాతరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు పాల్గొనవలసిందిగా మర్యాద పూర్వకంగా కలిసి వారికి పూల బోకెను అందించారు. 50 సంవత్సరాల ఆహ్వాన పత్రికను ప్రత్యేకంగా అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రులకు కూడా వీణవంక మినీ మేడారం మహా జాతర సమ్మక్క సారలమ్మ జాతరకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.



## మహితాపూర్ లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవం



**జనం సాక్షి రాయికల్:** మండలంలోని మహితాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం వివేకానందుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి గ్రామ బిజెపి అధ్యక్షుడు సద్ది మహిపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.యువత స్వామివివేకానంద అడుగుజాడల్లో నడవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజనాల మధు కుమార్,తొగిటి లక్ష్మీనారాయణ,కొల్ల కృష్ణారెడ్డి, పాలడుగు రామన్న,దేశవేణి శ్రీనివాస్, పరమేష్, రాజేందర్,లింగారెడ్డి,మనోజ్ పాల్గొన్నారు.

# పి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్ రెడ్డికి ఘన సన్మానం..



**○ రామగుండం ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ..**

**○ నిరుపేద వైద్య విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన హరీష్ రెడ్డి..**

**గోదావరిఖని, జనంసాక్షి :** వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఫౌండర్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి స్థానిక రామగుండం నియోజకవర్గ బి హెచ్ ఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు, వారి ఫౌండేషన్ సేవలకు గాను కృతజ్ఞతలు తెలియజేశారు , ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంను ఉద్దేశించి సిగిరి రాము మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హరీష్ రెడ్డి దయాగుణం తో ఎంతో మంది నిరుపేదలకు, నిరుపేద విద్యార్థులకు, మహిళలకు, వృద్ధులకు, రోగులకు, కార్మికులకు, రైతులకు, ఇలా అన్ని వర్గాల ప్రజలకు వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా తోచిన సాయాన్ని అందిస్తూ ఒస్తున్నాడు ..ఇన్ని సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రతి నిరుపేద కుటుంబానికి పెద్ద కొడుకు అయి కష్టంలో నష్టంలో నేనున్న అంటూ ముందుండే గొప్ప వ్యక్తిగా హరీష్ రెడ్డి రామగుండం నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించుకున్నారూ ఇంత మంచి మనసున్న వ్యక్తి యొక్క వ్యక్తిత్వాని గౌరవించుకోవడం, ఆయనకున్న సేవా గుణం కి ఇచ్చే గొప్ప గౌరవంగా భావిస్తున్నాం అని రామగుండం నియోజకవర్గం లోని, ఫౌండేషన్ ద్వారా సాయం పొందిన వారు ,హరీష్ రెడ్డి అభిమానులు, ఫౌండేషన్ సభ్యులు, స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషుల సమక్షం లో హరీష్ రెడ్డి సేవకు కృతజ్ఞతలు చెబుతూ వారిని సన్మానించుకోవడం, సంతోషంగా ఉందని అదేవిధంగా భవిష్యత్తులో రామగుండం నియోజకవర్గంలో వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఇంకా సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామని, హరీష్ రెడ్డి దిశ నిర్దేశంలో తప్పకుండా ప్రతి నిరుపేద కుటుంబానికి కష్టంలో మేమున్నాం అంటూ ఫౌండేషన్ ఆసరాగా నిలుస్తుందని వారు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫౌండేషన్ ఫౌండర్ వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నతనంలోనే ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి అతి చిన్న వయసులోనే విదేశాలకు వెళ్లి సరైన జీవనాన్ని గడిపి ఒక వృత్తిలో నిబద్ధతతో పనిచేసి విజయాన్ని సాధించుకొని తను సాధించిన విజయంతో సంపాదించుకున్న సంపదనను పదిమందికి తనకు తోచిన విధంగా ఖర్చు పెట్టాలని ప్రతి ఒక్కరి కష్టాల్లో నేనున్నా అంటూ సాయాన్ని అందించాలని ఉద్దేశంతో మా అమ్మగారి ఆలోచనలకు కార్యరూపం ఇస్తూ విహెచ్ ఆర్ ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందని ,మనం కష్టపడి సంపాదించుకున్న పేరు, డబ్బు, హోదా ,ప్రతిదీ నలుగురికి పంచినప్పుడే ఆ విజయానికి ఒక అర్థం పరమార్థం ఉంటుందని మా అమ్మగారు నాతో అన్నారని,ఇలా అమ్మగారి ఆలోచన నుంచి వచ్చినదే ఫౌండేషన్ అని ద్వారా ప్రజలకు సేవ చేయాలని సంకల్పం తీసుకున్నానన్నారు అదే విధంగా గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో నాకు తోచిన సహాయం చేస్తూ వెళుతున్నాను, అన్ని దానాలలో కెల్లా విద్యా దానం చాలా గొప్పదని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశా నిర్దేశంలో ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందించానని అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలో నిరుపేద వైద్య విద్యార్థి మేకల డార్విన్ కి ప్రతి సంవత్సరం ఆయన వ్యక్తిగత ఖర్చులు మొత్తం చూసుకుంటూ వస్తున్నానని ఈ సంవత్సరం కూడా అదే విధంగా తన ఖర్చుల నిమిత్తం 36000 రూపాయలను అందిస్తున్నామని ఆయన తెలిపారు, ఈ సేవా కార్యక్రమాలు, అలాగే నా రాజకీయ జీవితం రెండు నాకు రెండు కళ్ళని ఫౌండేషన్ ద్వారా చేసే సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంటానని ఆ భగవంతుడు పదిమందికి సాయం చేసే మంచి ఉన్నతమైన స్థితిని ఎప్పటికీ నాకు ప్రసాదించాలని ఆయన ఆ భగవంతున్ని కోరుకుంటున్నానన్నారు ఇన్ని సంవత్సరాలుగా నేను అమెరికాలో ఉన్నా కూడా గత నాలుగు సంవత్సరాలుగా నా ఫౌండేషన్ ఆక్టివిటీస్ ద్వారా నన్ను ప్రతి ఒక్క నిరుపేద గడపగడపకు తీసుకెళ్లిన నా ఫౌండేషన్ కు సంబంధించిన టీం సభ్యులందరికీ అదే విధంగా ఫౌండేషన్ ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సిగిరి రాము కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అయిత శివ ఎన్వి రమణారెడ్డి బిఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా అనుముల కళావతి పోలాడి శ్రీనివాసరావు పర్స స్వాతి దుర్గాప్రసాద్ కొండ సురేష్ పోయిల రవి, రాజు , దొమ్మేటి శేఖర్ లతో పాటు ఫౌండేషన్ సభ్యులు మోలుగురి శ్యామ్ ,దాడితిరుమల్,యుగేందర్, ప్రవీణ్, బోడిగి శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.